ప్రజాశక్తి

గురువారం 26 అక్టోబర్ 2023 8 పేజీలు



గుంటూరు




పల్నాడు

ఉద్యాన పంటలకూ కష్టం

- ప్రతికూల ప్రభావం చూపుతున్న వర్షాభావం
- పెరగని విస్తీర్ణం-కొరవడిన ప్రోత్సాహం



డెల్టా ప్రాంతం కొల్లిపర మండలంలో సాగవుతున్న కాకర (ఫైల్)



డెల్టా ప్రాంతం కొల్లిపర మండలంలో సాగవుతున్న చిక్కుడు (ఫైల్)

పల్నాడు జిల్లా యడ్లపాడు మండలంలో సాగవుతున్న పూలతోట

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వర్షాభావం ప్రభావం ఉద్యాన పంటలపైనా పెరుగుతోంది. బోర్లు సౌకర్యం ఉన్న వారే ఈ ఏడాది ఉద్యాన పంటలు సాగు చేయగలుగుతున్నారు. కాల్వలు, వర్షాలపై ఆధారపడిన రైతులు బాగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఉద్యాన సాగుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. కొన్నేళ్లుగా జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తరించడం లేదు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వర్షాభావం కూడా ప్రతికూలంగా మారింది. ఆకుకూరలు, కాయగూరలు, పూలతోటల సాగు అత్యంత కష్టతరంగా మారింది. దీంతో జిల్లాలో ఈ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది.

2022-23లో జిల్లాలో 17 వేల ఎకరాల్లోనే ఉద్యాన పంటలు ▶ 2లో



బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న పాశం రామారావు, ఇతర నాయకులు

15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ

జయప్రదం చేయాలని సిపిఎం పిలుపు - వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

సిపిఎం ఆధ్వర్యంలో 15న విజయవాడలోని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో ప్రజారక్షణ భేరి పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు ముందుగా అక్టోబర్ 30వ తేదీ నుండి లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సు యాత్రలు బయలుదేరి 15న విజయవాడకు చేరుకుంటాయని చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశన్నంటుతున్నాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, టెలికం, రైల్వే, రక్షణ రంగం, పోర్టులు తదితర సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెతున్నారని, రాష్ట్రంలో కీలక పరిశ్రమగా ఉన్న విశాఖ ఉక్కును సైతం ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, పోలవరం, రాజధాని, కడప ఉక్కు ఫ్యాక్టరీ, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు వంటి అనేక హామీలు ఇచ్చిన విస్మరించిందన్నారు. మరోవైపు రాష్ట్రాన్ని మోసం ▶ 2లో



నగదు చోరీకి గురైన కోటప్పకొండ యుటి వద్ద ప్రభుత్వ మద్యం దుకాణం

సూపర్‌వైజర్ జేబులోకి మద్యం డబ్బు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మద్యం దుకాణంలో మద్యం విక్రయించిన నగదు బ్యాంకుకు చెల్లించినట్లుగా అధికారులకు నకిలీ స్లిప్పులు చూపించి రూ.8 లక్షలను స్వాహా చేసిన ఘటన పల్నాడు జిల్లాలోని నరసరావుపేట మండలం కోటప్పకొండ యుటి వద్ద దుకాణంలో బుధవారం వెలుగు చూసింది. నగదు గోల్ మాల్ చేసింది ప్రభుత్వ మద్యం దుకాణంలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న సంగీతరావుగా ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. సంగీతరావు ప్రస్తుతం పరారీలో ఉండగా ఆయన నరసరావుపేట మండలంలోని వైసిపి కీలక నేతకు ప్రధాన అనుచరుడని స్థానికులు చెబుతున్నారు. అధికారులకు బ్యాంకు నకిలీ చలానాలు చూపించి మూడ్రోజులపాటు అమ్మిన మద్యం తాలూకు డబ్బును సొంతానికి తీసుకున్నాడని, దీనిపై కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలిస్తున్నామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. సంగీతరావు కుటుంబ సభ్యుల కదలికలపై ఎక్సైజ్ పోలీసులు నిఘా ఉంచారు. ఇదిలా ఉండగా గురజాల నియోజకవర్గం పులిపాడు ప్రభుత్వ మద్యం దుకాణంలో 50 కేసుల మద్యం, రూ.3 లక్షల నగదు మాయమైనట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. నిందితుడు ఇటీవల హత్యకు గురైన కునిరెడ్డి కష్ణారెడ్డిగా తోటి ఉద్యోగులు చెబుతున్నారు.

రూ.కోటి ఇవ్వకే కష్టాలు

- ప్రభుత్వ తీరుతో ప్రమాదంలో 26 వేల ఎకరాల వరి
- సాగునీటి కోసం ఇరిగేషన్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా
- ఎఇ హామీతో ఆందోళన విరమణ



ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

ప్రజాశక్తి-దుగ్గిరాల

పొలాలకు సాగునీటి కోసం నీటి పారుదల శాఖ కార్యాలయం వద్ద రైతులు బైటాయించారు. ఎనిమిదేళ్ల నుండి హైలెవల్ ఛానల్ పనులు పూర్తి చేయని కారణంగా తామిప్పుడు రూ.లక్షలు ఖర్చు చేసి ఇంజన్ల ద్వారా పైరుకు నీరు పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైలెవల్ ఛానల్ పరిధిలో ఆయకట్టుకు సాగునీరు సరిగా అందకపోవడంపై రైతులు హైలెవల్ ఛానల్ పోరాట కమిటీ, అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో దుగ్గిరాలలోని జలవనరుల శాఖ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, తెలుగు రైతు సంఘం నాయకులు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, ఇతర నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్టర్‌కు రూ.కోటి చెల్లిస్తే హైలెవల్ ఛానల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని అన్నారు. అయితే రైతుల పట్ల ప్రభుత్వ చిన్నచూపు కారణంగా నిధులు చెల్లించడం లేదని, దీంతో ఛానల్ పరిధిలోని 26 వేల ఎకరాల వరి పైరు ఎండిపోయే దుస్థితి నెలకొందని ఆందోళన వెలిబుచ్చారు. ఇప్పుడు రైతులు ఇంజన్ల ద్వారా నీరు పెట్టుకుంటున్నా పొలాలకు సరిగా అందడం లేదని అన్నారు. పెద్దవడ్లపూడి వద్ద పంట కాల్వలో రెండున్నర మీటర్ల ఎత్తున రైల్వే శాఖకు చెందిన మెటల్ పడి నీరు పారుదల కావడం లేదని, రైల్వే శాఖతో వెంటనే సంప్రదించి పొలాలకు నీరందించాలని డిమాండ్ చేశారు. పంట కాల్వలోని తూటికాడును తొలగించాలన్నారు. గంటపాటు ధర్నా అనంతరం రైతుల వద్దకు ఎఇ వై.విద్యావతి వచ్చారు. ప్రస్తుతం డెల్టా ప్రధాన కాల్వకు నాలుగు వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోందని, పులిచింతల నుండి మరో రెండు వేల క్యూసెక్కులు 24 గంటల్లో ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుతుందని చెప్పారు. మొత్తం 6 వేల క్యూసెక్కులు విడుదలైతే హై లెవెల్ ఛానల్‌కు అందిస్తామన్నారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. అధికారులు చెప్పిన విధంగా నీరు విడుదల చేయకుంటే మళ్లీ ఆందోళన చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ధర్నాలో వివిధ సంఘాల నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, ఎన్.యోగేశ్వరరావు, జె.బాలరాజు, కె.బాబూప్రసాద్, ఎం.నాగమల్లేశ్వరరావు, వై.బ్రహ్మేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, బి.శివసామిరెడ్డి, జి.వెంకటరావు, బి.శ్రీకృష్ణప్రసాద్, వి.శ్రీనివాసరావు, టి.సీతారామయ్య, ఎమ్‌డి.నిజాముద్దీన్, టి.అశోక్, బి.నాగరాజు, పి.శ్రీనివాసరావు, వినోద్, వేణు, సుహాస్, శివయ్య పాల్గొన్నారు.



కుంచనపల్లిలో కుక్కల స్వైర విహారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్లపై పదుల సంఖ్యలో ఎక్కడ చూసినా కుక్కలే ఉంటున్నాయి. రోడ్డుపై వెళ్లే వాహనదారులపైకి ఎగబడి కరుస్తున్నాయి. ద్విచక్ర వాహనదారుల వెంట పరుగులు తీస్తున్నాయి. రాత్రి వేళల్లో రోడ్డుపైకి ఎక్కువగా గుంపులుగా చేరడంతో ప్రయాణికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బెంబేలెత్తుతున్నారు. ఉదయం పూట స్కూలుకు వెళ్లే పిల్లలు, తల్లిదండ్రులు బస్సు ఎక్కేందుకు రోడ్లపైకి వచ్చి కుక్కలను చూసి భయపడుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే మహిళలు కుక్కలను చూసి భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు కుక్కల బెడదను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కొత్త రకం ఇసుక దొంగలు!

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలో కొత్త రకం ఇసుక దొంగలు బయల్దేరారు. ఒకపక్క వైసిపి ప్రభుత్వం నూతన పాలసీ ప్రకారం ఇసుక ధరలకు రెక్కలు వచ్చాయి. ఒక దశలో ఇసుకే బంగారం అయ్యింది. పెరిగిన ఇసుక ధరలతో సామాన్యుడి సొంతింటి కల అడ్డంకిగా మారింది. అధికార పార్టీపై ఇసుక దోచేస్తున్నారనే విమర్శలు ఈ మధ్యకాలంలో ఊపందుకున్నాయి. ఇసుక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని తాడేపల్లిలో ఇసుక దొంగలు బయల్దేరారు. ఎక్కడ ఇంటి నిర్మాణాలు జరుగుతున్నాయో వీరు ముందుగానే రెక్కీ నిర్వహిస్తారు. ఇసుక అవసరాన్ని గుర్తిస్తారు. ఇంటి నిర్మాణదారుడు ఒక లారీ ఇసుక పంపించమని చెబుతాడు. దొంగ తన చాకచక్యం అంతా ఇక్కడే చూపిస్తున్నాడు. తాడేపల్లి పట్టణంలో ఇసుక తవ్వకాలు జరిపే లారీ యజమానుల సెల్ నెంబర్లు సేకరిస్తారు. వారిలో ఒకరికి ఫోన్ చేసి ఇసుక ట్రిప్ వేయాలి అర్జెంట్ అని నమ్మబలుకుతారు. ట్రిప్పు వేస్తు రూ.వెయ్యి, 500 మిగులుతాయని లారీ యజమాని ఇసుక రవాణా కేంద్రం వద్ద డబ్బులు ముందుగానే చెల్లించి లారీ నిండా ఇసుక నింపుకుని ఫోన్ వ్యక్తి దగ్గరకు వస్తారు. ఇసుకను ఇంటి దగ్గర అన్‌లోడ్ చేస్తారు. ఈలోగా ఇసుక లారీ బుక్ చేసిన వ్యక్తి ఇంటి యజమాని దగ్గర డబ్బులు తీసుకుని ఉడాయిస్తాడు. ఇసుక అన్‌లోడ్ చేసిన లారీ యజమాని ఇంటి ఓనర్ దగ్గరకు వెళ్లి డబ్బులు అడుగుతాడు. లారీ బుక్ చేసిన వ్యక్తి ఇప్పుడే డబ్బులు తీసుకెళ్లాడని ఇంటి యజమాని సమాధానంతో లారీ ఓనర్‌కు మతిపోయినంత పనవుతుంది. తీరా ఇసుక బుక్ చేసిన నంబర్‌కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది. పది రోజుల వ్యవధిలో తాడేపల్లిలో ఇద్దరు లారీ యజమానులు ఇటువంటి మోసానాకి గురై రూ.20 వేలు నష్టయపోయారు. బాధితులు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుని సెల్‌ఫోన్ డేటా ఆధారంగా పోలీసులు నిందితుడిని గుర్తించే పనిలో ఉన్నారు.

15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ

(మొదటి పేజీ తరువాయి)

చేసిన బిజెపి పట్ల రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్షాలు సాగిలపడే ధోరణి అవలంబిస్తున్నాయని విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా చేపడుతున్న ఆందోళనలపైనా రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా నిర్బంధం ప్రయోగిస్తోందని మండిపడ్డారు. ఎడాపెడా విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజలపై మోయలేని భారం మోపిందని, పట్టణాల్లో ఆస్తి పన్ను పెంపు, చెత్త పన్ను భారాలు వేసిందని తెలిపారు. ఈ విధానాలపై ప్రజలు ఉద్యమించాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, కె.నళినీకాంత్, ఇ.అప్పారావు, జిల్లా కమిటి సభ్యులు ఎం.ఎ.చిష్టి పాల్గొన్నారు.

నిత్యం గంటల పాటు ట్రాఫిక్ జామ్

ప్రజాశక్తి-తాడేపల్లి

సిఎం ఇంటికి కూతవేటు సమీపంలో బకింగ్ హోమ్ కాల్వపై 60 ఏళ్ల క్రితం నిర్మించిన సింగిల్ లైన్ బ్రిడ్జిపై నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తోంది. తరచూ గంట నుంచి రెండు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. బైపాస్ రోడ్డులో అపార్టుమెంట్లు, వ్యాపార సంస్థలతోపాటు ట్రాఫిక్ రద్దీ పెరిగింది. సింగిల్ బ్రిడ్జి కావడంతో ఎదురెదురుగా కార్లు వచ్చినా ఆటోలు వచ్చినా ట్రాఫిక్ నిలిచిపోతుంది. ఎవరికి వారు తప్పు నీదంటే నీదని బ్రిడ్జిపై వాదులాటకు దిగడంతో ఇరువైపులా పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోతున్నాయి.

తాడేపల్లి పట్టణం నుంచి బైపాస్ రోడ్డులో వ్యాపారాలు నిర్వహించుకునే వారు గంటల తరబడి సమయం వృథా కావడంతో వేలకు వేలు అద్దెలు చెల్లించి తాము వ్యాపారాలు నిర్వహించుకోవాలా వద్దా అని ప్రశ్నిస్తున్నారు. బుధవారం రాత్రి 6.30 నుంచి 7.30 గంటల వరకు ఇదే పరిస్థితి నెలకొంది. అప్పటికీ ట్రాఫిక్ క్లియర్ కాలేదు. ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోలేదనే విమర్శలు వినవస్తున్నాయి. బ్రిడ్జికి ఇరువైపులా సిగ్నల్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు. పెరిగిన జనాభా రీత్యా డబుల్ లైన్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం పలుమార్లు కోరింది. ఆ మేరకు ఆందోళనలు కూడా నిర్వహించగా నాయకులపై పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. ప్రస్తుతం వారు కోర్టు చుట్టూ తిరుగుతున్నారు.



నిలిచిపోయిన వాహనాలు



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

రాజబాబును కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గిరిజన మహిళలను, ఆమె కుటుంబ సభ్యులను తీవ్రంగా కొట్టి బెదిరించిన మత్తి.రాజబాబును శిక్షించాలని బీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాగళ్ల ప్రకాష్ మాట్లాడుతూ కృష్ణా జిల్లా మోపిదేవి మండలం, కె.కొత్తపాలెంలో యానాది సామాజిక తరగతికి చెందిన దుర్గాదైవిని చెవిదిద్దులు దొంగతనం చేసిందనే నెపంతో మత్తి రాజబాబు తీవ్రంగా కొట్టి, ఆమె కుటుంబ సభ్యులను మీ ఇళ్లు కాల్చేస్తాం, మీ అంతు చూస్తామని బెదిరించాడని అన్నారు.రాజబాబు అక్క రాధిక ఇంట్లో ఇంట్లో శుభకార్యానికి పని కోసం పిలిచి, చెవిదిద్దులు కనిపించకపోవటంతో ఆ నెపం దుర్గాదేవిపై వేశారన్నారు. తాను తీయలేదని చెప్పినా వినకుండా తీవ్రంగా దుర్గాదేవిపైనా, ఆమె పిన్ని, అమ్మమ్మపై రాజబాబు భౌతిక దాడికి పాల్పడ్డాడని తెలిపారు. తర్వాత పోలీసులకు అప్పగించటంతో వారు కూడా మళ్లీ కొట్టి గాయపరిచారన్నారు. తీవ్ర గాయాలపాలై, మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలికి రక్షణ కల్పించాలని కోరారు. మోపిదేవి పోలీసులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీమ్‌సేన సేవాదళ్ అధ్యక్షులు ఎన్.నీలాంబరం, ఆర్‌బిఐ రాష్ట్ర కార్యదర్శి వి.ముత్తయ్య, వివిధ సంఘాల నాయకులు బత్తుల విల్సన్, చిలక డేవిడ్, కె.విల్సన్, బండ్ల కాంతారావు, కె.కృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను అధిగమించేలా అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జగనన్నకు చెబుదాం, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, గ్రామ వార్డు సచివాలయాల సేవలు, జగనన్న ఆరోగ్య సురక్ష, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలపై ఆర్డీవో, ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్, హౌసింగ్, మండల విద్య శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ-క్రాప్ బుకింగ్, ఈకేవైసీ పూర్తయిందని, సోషల్ ఆడిట్ క్రింద ఆర్బీకేల్లో జాబితాను ప్రదర్శిస్తారని అన్నారు. సోషల్ ఆడిట్‌పై అభ్యంతరాలుంటే రాతపూర్వకంగా వ్యవసాయాధికారులకు తెలియజేయాలన్నారు. ఆర్బీకేలలో అవసరమైన ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉన్నాయన్నారు. పులిచింతల ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేస్తారని, ఈ విషయాన్ని గ్రామాలలోని రైతులకు తెలియజేయాలని వ్యవసాయ శాఖాధికారులకు సూచించారు. బడి ఈడు పిల్లలను బడి బయట లేకుండా బడిలో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఎంఇఓలకు చెప్పారు. జెడ్పీ సిఇఓ జె.మోహన్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రావణబాబు, పంచాయితీ రాజ్ ఎస్ఇ బ్రహ్మాయ్య, హౌసింగ్ పీడీ గోపాలరావు, డిపిఒ కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యాన పంటలకూ కష్టం

(మొదటి పేజీ తరువాయి)

సాగయ్యాయి. నిమ్మ, అరటి, సపోట, మామిడి తోటలు 9,500 ఎకరాల్లో ఉండగా కంద, చిక్కుడు, బెండ, తీగజాతి కూరగాయలు 5500 ఎకరాల్లో సాగవుతున్నాయి. మరో 2 వేల ఎకరాల్లో పూలు, ఇతర పంటలు సాగు చేశారు. తెనాలి డివిజన్‌లో నీటి వనరులు అందుబాటులో ఉండటం వల్ల ఉద్యాన పంటల సాగు ఎక్కువగా జరుగుతోంది. చేబ్రోలు మండలంలో కూరగాయలు సాగు ఎక్కువగా ఉంది. గతంలో ఉన్న తోటలు కాకుండా ఉద్యాన పంటల సాగు గణనీయంగా తగ్గింది. కంద, చిక్కుడు, బెండ, దొండ, తీగజాతి తోటల సాగు కేవలం మూడు వేల ఎకరాల్లోనే జరిగింది. కూరగాయాల దిగుబడి తగ్గుతోంది. మరో 200 ఎకరాల్లో ఆకుకూరల ఉత్పత్తికి సాగు దారులు ఇబ్బంది పడుతున్నారు. కాల్వల్లో వచ్చిన నీటిని తోటలకు మళ్లించుకుంటున్నారు. వర్షాభావంతో పూల తోటలకు ఇబ్బంది తప్పడం లేదు. పూలతోటల సాగుదార్లు ఎక్కువ మంది బోర్ల కిందసాగు చేస్తున్నారు. వర్షాభావం వల్ల పసుపు, మిర్చి విస్తీర్ణం గణనీయంగా తగ్గిందని అధికారులు చెబుతున్నారు.

విస్తరించని సాగు

దాదాపు 9 ఏళ్ల క్రితం రాజధాని ప్రాంతంలో 33 వేల ఎకరాలు భూ సమీకరణలో రైతులు సిఆర్‌డిఎకు అప్పగించారు. ఇందులో 18 వేల ఎకరాలు ఉద్యాన పంటలున్నాయి. భూములు తీసుకునేటప్పుడు రాజధాని ప్రాంతంలో ఉన్న పండ్లు, పూల, కూరగాయల సాగు ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతాల్లో చేపడతామని అప్పటి ప్రభుత్వం ప్రకటించినా ఆచరణలో ఎవ్వరూ పట్టించుకోలేదు. మరోవైపు కూరగాయల సాగుకు సంబంధించి షేడ్‌నెట్‌లు, పాలి హౌస్‌ల ఏర్పాటుకు గరిష్టంగా రూ.9 లక్షల వరకూ సబ్సిడీ ఇచ్చే పథకాలు అందుబాటులో ఉన్నా ఎక్కువ మంది రైతులను, కొత్త వారిని వీటి వైపు దృష్టి సారించేలా చేయడంలో ఉద్యాన శాఖ శ్రద్ధ చూపడంలేదు. ఇప్పటికే ఉన్న రైతుల నుంచే వీటి ఏర్పాటుపై తమ వాటా తాము తీసుకుని మొక్కుబడిగా సబ్సిడీ పథకాలు మంజూరు చేస్తున్నారు. సూక్ష్మ సేద్యం, తుంపర సేద్యంకు 90 శాతం రాయితీతో పరికరాలు అందిస్తున్నా ప్రతి ఏటా ఎక్కువ మంది రైతులను ఇందులోకి తీసుకు రావడంలో అధికారులు పట్టించుకోవడం లేదు.

గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పెరటిలో కూరగాయలు, పండ్లు, పూల సాగుకు ప్రజల్లో ఆసక్తి ఉన్నా ఉద్యాన శాఖ పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. పెరటి సాగుకు ప్రోత్సాహం ఇవ్వడం లేదు. ఈ అంశంలో అవగాహన కల్పించడంపై కూడా శ్రద్ధ చూపడం లేదు. పట్టణ ప్రాంతాల్లో ఇళ్లు, అపార్టుమెంట్ల పైన కూరగాయల పెంపకం కోసం ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ఒక యూనిట్ కింద గరిష్టంగా రూ.3 వేల వరకు సబ్సిడీ ఇచ్చేవారు. ఇప్పుడు ఇందుకు నిధులు విడుదల చేయలేదు. సబ్సిడీ నిధులు రాకపోవడంతో పెరటి సాగు విస్తరణకు తగిన ప్రోత్సాహకాలు లేవు. కాల్వలకు సమీపంలో ఉన్న భూముల్లోనూ ఉద్యాన పంటలకు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహకాల్లేక చాలామంది ఈ పంటలను ఉపసంహరించుకుంటున్నారు. గతంలో మంగళగిరి ప్రాంతంలో ఉల్లి, క్యారెట్ వంటి పంటలను ఎక్కువగా సాగు చేసే వారు. ఇప్పుడు బెంగుళూరు నుంచి ఎక్కువగా క్యారెట్, బీట్ రూట్ దిగుమతి చేసుకుంటున్నారు. స్థానికంగా పండించే క్యారెట్‌కు తగిన ధర రాక చాలామంది ఉపసంహరించుకున్నారు.





రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - రొంపిచర్ల

వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి రోడ్డు దాటుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న సంఘటన మండలంలోని సంతగుడిపాడులోని మేజర్ కాలువ వద్ద బుధవారం జరిగింది. ఈ సంఘటనలో ద్విచక్రవాహనముపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసరావుపేట మండలం పమిడిపాడు కి చెందిన కేతి కొండలు (62), ఈపూరు మండలం ముప్పాళ్ళ కి చెందిన కేతి వెంకటేశ్వర్లు (28) నకరికల్లు నుండి ముప్పా ళ్ళకు వెళ్ళేందుకు హైవే రోడ్డుపై ద్విచక్రవాహనముపై వస్తున్నారు. మార్గమధ్యంలో సంతగుడిపాడులోని మేజర్ కాలువ వద్దకు రాగానే కర్లకుంట వైపు నుండి వెళ్ళేందుకు హైవే రోడ్డు దాటుతుండగా నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట నుండి హైదరాబాద్ వైపనుకు వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్రవాహనం కింద పడటంతో దానిని నడుపుతున్న కేతి కొండలుకు తీవ్రగాయాలయ్యాయి. వెనుక కూర్చొన్న కేతి వెంకటేశ్వర్లుకు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. కొండలును నరసరావుపేట లోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటనలో కారు రోడ్డు పక్కన బోల్తా పడింది. కారులో ఉన్న వారు స్వల్ప గాయా లతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న ఎస్ ఐ కె.పి.రవీంద్ర పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. కాగా, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



అదుపు తప్పి బోల్తా కొట్టిన కారు



మృతుడు కేతి వెంకటేశ్వర్లు

8 మంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - నకరికల్లు

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. కండ్లకుంట గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి 8 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి రూ.5,420 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



చెక్కును అందిస్తున్న అడిషనల్ ఎస్పీ

కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి-గుంటూరు సిటీ


ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ఫిరంగిపురానికి చెందిన కానిస్టేబుల్ ఎం.కిరణ్ భార్య సుధారాణికి రూ.2,05,616 చెక్కును ఈస్ట్ సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ నచికేట్ షేల్కే బుధవారం అందజేశారు.కొత్తపేట, లాలాపేట, పాత గుంటూరు సిఐలు షేక్ అన్వర్ బాషా, ఎం శ్రీనివాసరావు ఎంవి సుబ్బారావుతో కలిసి ఆయన ఈ చెక్కును అందజేశారు.కిరణ్ కొత్తపేట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించేవాడు. కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో కొత్తపేట, లాలాపేట, ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్ ల పరిధిలోని అధికారులు,సిబ్బంది ముందుకొచ్చి ఈ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించినట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ తరపున రావలసిన అన్ని ప్రయోజనాలను సకాలంలో అందేలా చూస్తామని, ఏమైనా ఇబ్బందులు ఉంటె తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు .

కృత్రిమచేతులకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్ : ప్రమాదవశాత్తు చేతులు కోల్పోయిన వారు కృత్రిమ చేతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని పెదనందిపాడు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వై. కోదండరామిరెడ్డి. వై.రమణయ్యలు బుధవారం కోరారు. ఎల్లెన్ మెడో స్ ప్రోస్తేటిక్ హ్యాండ్ ఫౌండేషన్ సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి , రోటరీ క్లబ్ ఆఫ్ పెదనందిపాడు వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళగిరి రాయల్ కన్వెన్షన్‌లో డిసెంబర్ 10న కృత్రి మ చేతుల పంపిణీ జరుగుతుందని తెలి పారు. మో చేతి కింద 4 అంగుళాల చేయి కల వికలాంగులు 9849362241 నంబర్ ను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు .

పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-గుంటూరు సిటి : పోలీస్ అమరవీరుల సంస్మరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా అధికారులు బుధవారం పరామర్శించారు. అండగా ఉంటామని అమరుల కుటుంబ సభ్యులకు వారు ధైర్యం చెప్పారు. విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవని, కుటుంబ సభ్యులకుఏ అవసరం వచ్చినా పోలీసు శాఖ అండగా ఉంటుందని, పిల్లలను చక్కగా చదివించి ఒక గొప్ప ప్రయో జకు లను చేయాలని అధి కారులు అన్నారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేష న్‌లో సిబ్బందికి ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ ను అధికారులు నిర్వహించారు.





మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	14,283
మిర్చి ఎగుమతి	:	13,526
మిర్చి నిల్వ	:	7,797

మిర్చి ధరలు

రూపాయలలో

334	12,000 - 23,000
నెం.5	12,500 - 17,500
273	12,000 - 20,500
341	11,500 - 20,000
సూపర్ 10	18,000 - 18,000
నాన్ ఎసి	
తేజ	10,000 - 24,000
బడిగే	12,000 - 24,500
దేవనూరు డీలక్స్	16,000 - 21,200
తాలుకాయలు	6,000 -14,500
ఎసి	
334	12,000 - 21,000
273	12,000 - 21,000
341	19,000 - 21,500
తేజ	14,000 - 24,100
బడిగే	14,000 - 26,000
దేవనూరు డీలక్స్	17,000 - 20,000
తాలుకాయలు	8,000 -13,000



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

సిపిఎస్ రద్దు కోసం 29న విజయవాడలో ధర్నా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సామాజిక భద్రత లేని సిపిఎస్‌ను రద్దు చేసి ఇచ్చిన హామీ మేరకు ఒపిఎస్‌ను అమలు చేయాలని, ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న విజయవాడ ధర్నా చౌక్ వద్ద చేపట్టే ధర్నా జయప్రదం చేయాలని ఎపిటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఎపిటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు బి.సంపత్‌బాబు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరిస్తామని ఎన్నికలకు ముందు హామీనిచ్చిన ప్రస్తుత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేశారని విమర్శించారు. జిపిఎస్ అనే గోల్‌మాల్ స్కీం ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులను గందరగోళ పరిస్థితులలోకి నెట్టి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను జిపిఎస్ తీసుకురావాలని కేంద్రం మెమో ఇచ్చిందని, కారుణ్య నియామకాలు కూడా పూర్తి చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సి.శివనాగరాజు, గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సభలు, సమావేశాలకు అనుమతి తీసుకోవాల్సిందే : డీఎస్పీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు పాదయాత్రలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణ అన్నారు. సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పోలీసుల అనుమతి లేకుండా రాజకీయ పార్టీలు ఎలాంటి కార్యక్రమాలూ నిర్వహించకూడదని అన్నారు. 30 యాక్ట్ ప్రకారం పోలీసుల అనుమతి తీసుకుంటే, వారి కావాల్సిన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. రాజకీయ సభలకు వెళ్లే ట్రావెల్స్ వాహనదారులు పోలీస్ అనుమతులు తీసుకోవాలని చెప్పారు. పోలీసుల అనుమతులు లేకుండా పాదయాత్రలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సభలు సమావేశాల్లో బాణాసంచా నిషేధమన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ ఆదినారాయణ

'వైసిపి అరాచక పాలన సాగిస్తోంది'

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో టిడిపి విస్తృత సమావేశం బుధవారం నిర్వహించగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులకు చెప్పారు.



సాగునీటి కోసం ప్రదర్శన

ప్రజాశక్తి- పెదకూరపాడు



తహశీల్దార్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్తున్న నాయకులు, రైతులు

అమరావతి మేజర్‌కు సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో ప్రదర్శన చేపట్టారు. స్థానిక కచేరి సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ర్యాలీ అనంతరం తహశీల్దార్ జియా, నీటిపారుదల శాఖ వర్క్ ఇన్స్పెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరుతడి పంటలకు ఇవ్వడానికి సరిపడా నీరు నాగార్జునసాగర్‌లో ఉన్నాయని, పంటలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇప్పుడు నీరివ్వకుంటే పైర్లు ఎండిపోతాయని చెప్పారు. కార్యక్రమంలో బి.ఆంజనేయులు, కె.వసంతరావు, బి.వెంకటేశ్వరరావు, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు పూర్తి

అభ్యంతరాలుంటే చెప్పండి : పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన 3,75,649 ఎకరాల పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేశామని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కేంద్రాల వద్ద గతనెల 29 వరకు ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించడంతో పాటు గ్రామ సభలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ సభల్లో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ముసాయిదా జాబితాలో ఉన్న రైతులు ఈ-క్రాప్ నమోదు వివరాలను సమగ్రంగా చదివి వినిపిస్తారని, అభ్యంతరాలేమైనా ఉంటే రైతులు సవరణ కొరకు రైతు భరోసా కేంద్రంలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు. అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియజేసి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ-క్రాప్ 2023 సీజన్ సవరణకు ఆఖరి అవకాశం తుది జాబితా ప్రదర్శన తర్వాతే ఎటువంటి మార్పులు చేర్పులు చేయబోరని తెలిపారు.

అధిష్టానం ఆదేశిస్తే వినుకొండ నుండి పోటీ

- వైసిపి నాయకురాలు నన్నపనేని సుధ
- నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన
- నాకులతో సమావేశం, పలువురికి పరామర్శ

ప్రజాశక్తి - వినుకొండ



వైసిపి నాయకులతో నన్నపనేని సుధ

అధిష్టానం ఆదేశిస్తే వినుకొండ నుండి పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వైసిపి నాయకులు నన్నపనేని సుధా అన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి, వినుకొండ మండలాల్లో ఆమె బుధవారం పర్యటించారు. పలు గ్రామాల్లో వైసిపి నాయకులను కలవడంతోపాటు అనారోగ్యంతో ఉన్న వైసిపి కార్యకర్తలను, నాయకులను పరామర్శించారు. మొదట వినుకొండ పట్టణంలోని కొత్తపేటలో గల సీనియర్ న్యాయవాది, వైసిపి నాయకులు చీరపురెడ్డి వెంకటరెడ్డి నివాసంలో పలువురు నాయకులతో కలిసి సమావేశమయ్యారు. అనంతరం ఈపూరు మండలం వడ్డేంగుంట పంచాయతీ దాసులపల్లిలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయ శంకుస్థాపనకు హాజరయ్యారు. బొల్లాపల్లి మండలంలోని అయ్యన్నపాలెంలో వరికపూడిశెల సాధన కమిటీ నాయకులు రమణారావు, సభ్యులతో సమావేశమయ్యారు. బొల్లాపల్లి మండలంలో తీవ్ర సాగు తాగునీరు ఎద్దడి నెలకొందని, వరికపూడిశెల ప్రాజెక్ట్ ఎన్నికల స్టంట్‌గానే మారిందని, వెయ్యి అడుగులు బోర్లు వేసినా చుక్కనీరు లేదని, వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణంతోనే తాగు, సాగునీటి సమస్య తీరుతుందని కమిటీ సభ్యులు చెప్పారు. ప్రాజెక్ట్ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తానని ఆమె కమిటీ సభ్యులకు చెప్పారు. చక్రాయపాలెంలో కోట నాయక్ అత్త అనారోగ్యంతో ఉండడంతో ఆమెను సుధా పరామర్శించారు. ఐజి అనిల్ నాయక్ తండ్రి అనారోగ్యంతో ఉండడంతో లాలిపురం వెళ్లి ఆయనను పరామర్శించారు. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి వైసిపి నాయకులు గురు బ్రహ్మ రెడ్డి అనారోగ్యంతో ఉండడంతో ఆయన్ని సుధా పరామర్శించారు. బ్రాహ్మణపల్లి పంచాయతీ నిధులు గోల్‌మాల్ జరిగాయని ఆయన వివరించారు. వినుకొండ పట్టణానికి చెందిన గద్దల ప్రేమ్‌నాథ్ ప్రకాష్‌ను సుధ పరామర్శించారు. వైసిపి సీనియర్ నాయకులు గంట కాలేషా ఇంటికెళ్లి పరామర్శించారు. చాటగడ్డపాడుకు చెందిన అయ్యప్పరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి పట్టణంలోని జయంతి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆస్పత్రికెళ్లి ఆయన్ను పరామర్శించారు. తుమ్మ వెంకటరెడ్డి కుటుంబాన్ని కలిశారు. ఆమెవెంట వైసిపి నాయకులు చింత ఆదిరెడ్డి, కొమ్మిరెడ్డి శివారెడ్డి, దాట్ల అంజిరెడ్డి, మురళి, రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



లే అవుట్ వద్ద అధికారులు

అక్రమ లే అవుట్‌కు అడ్డుకట్ట

ప్రజాశక్తి - నకరికల్లు

ప్రభుత్వ భూమిలో అక్రమంగా లే ఔట్ వేసి రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తున్న వారిని రెవెన్యూ అధికారులు బుధవారం అడ్డుకున్నారు. తహశీల్దార్ నగేష్ వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన నకరికల్లులోని సర్వే నంబర్ 57లో సుమారు రెండెకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇది అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారికి కూతవేటు దూరంలో ఉండడంతో స్థలానికి మంచి గిరాకి ఏర్పడింది. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి ప్రభుత్వ స్థలంపై కన్నేసి లేఅవుట్ వేసి రిజిస్ట్రేషన్ చేయించాలని అనుకోవడంతో నకరికల్లు విఆర్ఒ గౌరీ అక్కడికి వెళ్లి పనులను ఆపేయించారు. అనంతరం విషయాన్ని తహశీల్దార్‌కు తెలపడంతో ఆయన సత్తెనపల్లి ఆర్డీవో బిఎల్ఎన్ రాజకుమారి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ లేఔట్‌లు వేసినా, రిజిస్ట్రేషన్లకు ప్రయత్నించినా సహించబోమని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తహశీల్దార్ నగేష్ స్పష్టం చేశారు.

పత్తి, మిర్చి పొలాల్లో అధికారులు పరిశీలన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



పత్తి పైరును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

మండలంలోని నందిగామలో పత్తి, మిర్చి పైర్లను వ్యవసాయ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ బివి.శివకుమారి మాట్లాడుతూ ప్రస్తుతం బెట్ట వాతావరణ పరిస్థితుల కారణంగా పూత, పిందె రాలటం, అక్కడక్కడ గులాబీ రంగు పురుగు కూడా ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. పూత, పిందె నివారణకు బోరాక్స్ 300 గ్రాములు, 19.19.19.లేదా 17.17.17 లేదా మల్టీ కె ఒక కిలో చొప్పున ఎకరానికు పిచికారీ చేయాలని చెప్పారు. గులాబీ రంగు పురుగును అదుపు చేయడానికి ఎకరాకు 10-20 లింగాకర్షణ బుట్టలు పెట్టాలన్నారు. ప్రొఫెనోఫాస్ 400 మిల్లీలీటర్లు/అజాడిరాక్టిన్ 1500 పిపిఎం ఒక లీటలరు లేదా థయోడికార్బ్ 300 గ్రాములు తగినంత నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. సింథటిక్ పైరత్రాయిడ్ మందులు వాడొద్దన్నారు. రసం పీల్చు పురుగుల ఉనికి తెలుసుకొనడం కోసం నీలి, పసుపు రంగు జిగురు అట్టలు పెట్టాలని,. లింగకర్షక బుట్టలను ఎకరానికి 15 నుండి 20 బట్టలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మిర్చిలో తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 400 మిల్లీలీటర్లు లేదా ఫ్లోనికామిడ్ 70 గ్రాములు లేదా అజాడిరాక్టిన్ 1500 పిపిఎం ఒక లీటలరు చొప్పున ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు. పంట పోషక లోపాల ఒత్తిడిని తట్టుకొనుటకు పొటాషియం నైట్రేట్ 2 కిలోలు ఎకరాకు పిచికారి చేయాలన్నారు. రబీ శనగ విత్తుకొనే రైతులు విత్తనాలను ముందుగా ట్రైకొడర్మా జీవ శిలింద్ర నాశినితో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. ఇలా చేయటం వల్ల భూమి ద్వారా వ్యాపించే ఎండు తెగులు, వివిధ భూ సంబంధిత తెగుళ్లను అరికట్టవచ్చని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సయాకులు గోపి, రైతులు పాల్గొన్నారు.

సురక్ష క్యాంపుల్లో లక్ష మందికిపైగా వైద్యసేవలు

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

అనారోగ్య సమస్యలను ప్రాధమిక స్థాయిలోనే గుర్తించటంతోపాటు, ఇంటిముంగిటకే మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు శ్రీకారం చుట్టారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి స్థానిక ఐపీడీ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలించారు. వైద్యశిబిరంలో రిజిస్ట్రేషన్ కౌంటర్, డాక్టర్ కన్సల్టేషన్ గదులు, ల్యాబ్ పరీక్షలు, మందులిచ్చే గదులు, కంటి పరీక్షల విభాగాలను, ఐసీడీఎస్ విభాగం వారు ఏర్పాటు చేసిన పౌష్టికారం స్టాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 14,89,582 మందికి స్క్రీనింగ్ చేసి, అవసరమైన వారికి దాదాపు 18,46,200 పరీక్షలు నిర్వహించటం జరిగిందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతంలో 193, పట్టణ ప్రాంతాల్లో 74 మొత్తం 267 క్యాంపులు నిర్వహించగా, వీటిలో 1,05,234 మంది వైద్యసేవలు పొందారని, దాదాపు 3864 మందికి మెరుగైన వైద్యసేవలకు రిఫర్ చేసినట్లు వివరించారు. రిఫర్ చేసిన వారందరికీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నెట్‌వర్క్ ఆసుపత్రులలోనే ఉచిత వైద్యం అందించటం జరుగుతుందన్నారు. కాగా జిల్లాలో మొత్తం 435 ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించటానికి ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. నవంబరు 10వ తేదీ నాటికి లక్ష్యం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రావణబాబు, డీపీఎం డాక్టర్ చుక్క రత్నమన్మోహన్, నగర డిప్యూటీ కమిషనర్ వెంకటకృష్ణయ్య, వైసిపి నాయకులు నూరి ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

గుంటూరు ఆర్‌డిఒ శ్రీఖర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీఖర్ బుధవారం కల్లెకర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న ఆర్‌డిఒ

డ్రైవర్ల నిర్లక్ష్యంతో రోగులకు ఇక్కట్లు

జిజిహెచ్ సూపరింటెండెంట్ అసంతృప్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు వాహనాలను అందుబాటులో ఉంచడం లేదు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల సకాలంలో రోగులు ఇళ్లకు వెళ్లలేకపోతున్నారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన డ్రైవర్లు బాలింతలను సకాలంలో ఇళ్లకు చేర్చడం లేదని మహిళలు వాపోతున్నారు. బుధవారం బాలింతల వార్డు నుంచి 14 మంది ని స్వగ్రామానికి తీసుకుని వెళ్లాల్సి ఉండగా ఉదయం 11 గంటల వరకు తీసుకుని వెళ్లలేదు. ఉదయం 9 గంటలకు బాలింతల వార్డు వద్దకు వాహనాలు రావాల్సి ఉండగా వేర్వేరు కారణాలతో 11 గంటల వరకు వార్డు వద్దకు రావడం లేదు. దీంతో ఉదయమే డిశ్చార్జి అయిన బాలింతలు ఎక్కువ సేపు ఆస్పత్రి బయట వేచిఉంటున్నారు. ఎంత సేపటికి రాకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. తల్లిబిడ్డలను క్షేమంగా గమ్యస్థానాలకు తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాలు సమయపాలన పాటించడంలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆస్పత్రి ఆర్‌ఎంవోలు,ఇతర అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు ఉన్నాయి. బుధవారం తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల పార్కింగ్ వద్ద ఒకేసారి పది వాహనాలు వార్డు ముందుంచారు. దీనిని గమనించిన సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తే సహించేది లేదన్నారు. ఇష్టానుసారంగా డ్రైవర్లు ఉండటం వల్ల బాలింతలు సకాలంలో ఇళ్లకు చేరుకోలేక పోతున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికే అనేకమార్లు హెచ్చరించిన మార్పులు రావడం లేదన్నారు. తల్లి బిడ్డలను క్షేమంగా తీసుకుని వెళ్లేందుకు ప్రభుత్వం వాహనాలను సమకూరిస్తే డ్రైవర్లు మాత్రం బాధ్యతయుతంగా పని చేయడం లేదని ఆయన అన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న క్రాంతికుమార్

ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం

12న గుంటూరులో ర్యాలీ, బహిరంగ సభ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అత్యాచారాలు అరికట్టాలని, కులగణన తక్షణమే చేపట్టాలని తదితర డిమాండ్లతో నవంబర్ 12న గుంటూరులో ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుధవారం స్థానిక చుట్టుగుంటలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి, ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించి, ఎన్నికల్లో గెలిచాక జగన్మోహన్‌రెడ్డి ఉద్యోగాలు భర్తీ చేకపోవటం అన్యాయమని. నిరుద్యోగులు ఎక్కువ మంది ఎదురు చూస్తున్న డిఎస్సీ, గ్రూప్-2 వంటి నోటిఫికేషన్లు ఒక్కటీ విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వం కళ్లు తెరిచి ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ యువతను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వరరావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కె.హనుమంతరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలా అశోక్, నాయకులు రామకృష్ణ, కె.వి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

15న ప్రజారక్షణ భేరీ జయప్రదానికి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన ప్రజా ప్రణాళిక పోస్టర్ ను బుధవారం మంగళగిరి సిపిఎం కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ నవంబరు 15న ప్రజా రక్షణ భేరి పేరుతో విజయవాడలో భారీ బహిరంగసభ ను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర రాజకీయాలు సొంత అజెండాల చుట్టూ తిరుగుతున్నాయని అన్నారు. వీటిని ప్రజా సమస్యల చుట్టూ మళ్లించాలనే ప్రయత్నం చేస్తున్నామని, దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని, 339 మండలాల్లో కరువు పరిస్థితులున్నాయని, కృష్ణా డెల్టాలో వేల ఎకరాల్లో పంట ఎండిపోతోందని వివరించారు. దీనిపై ఎన్యూమరేషన్ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. పంట దెబ్బతినడం వల్ల వరిలో తాలు, తప్ప వస్తుందే తప్ప ఉపయోగం ఉండదని అన్నారు. చాలా ప్రాంతాల్లో ప్రజలకు తాగేందుకు మంచినీరు కూడా లేదని, జ్వరాలు పెరుగుతున్నాయని అన్నారు. వైరల్ ఫీవర్లు వస్తే ఎక్కువ రోజులు ఉండటం, వచ్చినవారు నిస్సత్తువగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేసి జ్వరాలకు మూల కారణాలు గుర్తించి దాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కులగణనను తాము స్వాగతిస్తామని అయితే రాష్ట్ర మంత్రి వేణుగోపాలకృష్ణ నవంబరు 15 నుంచి కులగణన చేస్తామని చేసిన ప్రకటన నాన్ సీరియస్‌గా వుందని, దానికి ఎలాంటి చట్టబద్ధత గానీ, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ గానీ లేదని తెలిపారు. ఈ విషయం జాతీయస్థాయిలో వివాదాస్పదంగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో సాంకేతికంగా, వివాదరహితంగా చేయాలని అయితే ప్రభుత్వంలో అటువంటి చర్యలేవీ కనిపించడం లేదని విమర్శించారు. కేబినెట్ నిర్ణయం తీసుకుని ఒక పద్ధతి ప్రకారం చేయాలని అన్నారు. బిసిలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి కంటే వారి ఓట్లు గుంజుకోవాలనే తాపత్రయమే ఇందులో ఎక్కువగా కనిపిస్తోందని అన్నారు. అన్ని కులాల లెక్కలు వస్తే భవిష్యత్ చర్యలకు అవకాశం ఉంటుందని అన్నారు. టిటిడి నిధుల్లో ఒకశాతం తిరుపతి అభివృద్ధికి ఖర్చు చేయాలన్న నిర్ణయాన్ని బిజెపి, విహెచ్‌పి వ్యతిరేకించడం దుర్మార్గమని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, నాయకులు బి.కోటేశ్వరి, వల్లూరు భారతి, ఎస్. సుమ, జి. బాబు వరప్రసాద్, వి. పూర్ణయ్య, కాజా శంకర రావు, ఉద్దంటీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్ : నవంబర్ 15 వరకు మండలంలో ప్రచార భేరీ సభ జయప్రదం చేయాలిన కరపత్రాలు పంపిణీ, గ్రూప్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్య ప్రచార, బేరి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు, అమరావతి లోనే రాజధాని, కర్నూలు హైకోర్టు, విజయవాడ విశాఖ బెంచీలు, అందరికీ నాణ్యమైన విద్య వైద్యం, మంచినీరు, భూమిలేని సహాయ కూలీలకు కౌలు రైతులకు రెండు ఎకరాలు భూమి, ప్రతి ఒక్కరికి పక్కా గృహం, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు, నివాస ప్రాంతాల్లోని ఇండ్లకు పట్టాలు, కొత్త కాలనీలకు ఆధునిక సౌకర్యాలు, నిరుద్యోగ భతి, ఐటి సినీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు తదితర సమస్యలపై ప్రజలను చైతన్యం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కే.సత్యనారాయణ, బి.బాబురావు, బి.సాంబయ్య, కె.రాఘవయ్య, సుందరయ్య కాలనీవాసులు ఏ. నాగేశ్వరరావు, చెన్నం రామకృష్ణారావు, గంటా జానకి పాల్గొన్నారు.



మంగళగిరిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



పెదకాకానిలో ప్రచారం



నూర్‌బాషా సంఘం సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని నులకపేటలో బుధవారం నూర్ బాషా సంఘం సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న నూర్ బాష సంఘం సింహగర్జన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తీర్మానించారు. ఆ మేరకు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజావలి, ఎస్‌కె మస్తాన్, బాష, మందడం మేస్త్రి, కాశీం, నజీర్, హుస్సేన్, జాన్‌సైదా, మీరావలి, బాజీ పాల్గొన్నారు.

ఎండుతున్న పంట పొలాలను పరిశీలించిన టిడిపి నేతలు

ప్రజాశక్తి - పొన్నూరురూరల్

సకాలంలో పొలాలకు నీళ్లు అందకపోవడంతో వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని రైతులు ఆందోళన చెందుతున్నారని టిడిపి నాయకులు తెలిపారు. బుధవారం మండలంలోని వడ్డిముక్కల ప్రాంత పొలాలను తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి వరి సాగు చేస్తుంటే సంబంధిత అధికారులు గానీ, అధికార పార్టీ నాయకులు గానీ సకాలంలో సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. సాగుకు నీరు ఇవ్వలేమని ముందే చెప్పినట్లయితే వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటను సాగు చేసే వాళ్ళం కాదని, సాగు చేసి ఇలా తీవ్రంగా నష్టపోయే వాళ్ళం కాదని కన్నీటి పర్యంతం విలపించారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, చలంశెట్టి సీతారామయ్య, మండల రైతు విభాగ కమిటీ సభ్యులు మల్లంపాటి వాసు, గరిగంటి సాయిబాబు, సుబ్రహ్మణ్యం, వడ్రాణం రాంబాబు, రాధాకృష్ణ, వెంకటేష్, మోపర్తి స్టాలిన్ తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

గంగానమ్మ గుడిని సందర్శించిన కళ్లం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లోని గంగానమ్మ గుడి పున:నిర్మాణ పనులను హైదరాబాద్ రెడ్డీ ల్యాబ్స్ కళ్లం సుబ్బారెడ్డి బుధవారం సందర్శించారు. నిర్మాణ పనులను కమిటీ సభ్యులు ఆయనకు వివరించారు. జరుగుతున్న పనుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శారద కళాశాల విశ్రాంత ఉపాధ్యాయులు పి.గాంధీ, బుల్లిబాబు, నాగబాబు, లక్ష్మణరావు, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, తమ్మా నరసారెడ్డి, దొంతిరెడ్డి గాంధీ, వెంకటరెడ్డి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురం మండలం వేల్పూరులో గంగమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం గ్రామంలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా సహకరించడం ఆనందింపదగిన విషయమని అన్నారు. దేవాలయ నిర్మాణం కోసం టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షలు, సొంత నిధులు రూ.5 లక్షలు అంద జేస్తున్నట్లు తెలిపారు. ఎపిపి ఎం. సుహాసిని అనిల్ కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, ముంద్రు రాఘవ రావులు ఒక్కొక్కరూ లక్ష రూపాయల చొప్పున, ఏకలవ్య గణేష్ కమిటీ రూ.20 వేలు విరాళంగా ప్రకటించారు.



రిజిస్ట్రేషన్ ఆఫీసు వద్ద 'నేనున్నాను మీ కోసం'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అవినీతి రహిత పాలన అందిస్తామని ముఖ్యమంత్రి జగన్ చెబుతున్నారు కానీ రాష్ట్రంలో ఏ రిజిస్ట్రేషన్ కార్యాలయం చూసినా అవినీతిమయేమని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద బుధవారం నవతరం పార్టీ చేపట్టిన 'నేనున్నాను మీ కోసం' కార్యక్రమంలో భాగంగా సబ్ రిజి స్ట్రేషన్ కార్యాలయాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుప్పుపట్టిన బెంచీలతో, చుట్టు పరిశుభ్రంగా లేని స్థితిలో కార్యాలయం ఉందని వివ ఎర్శించారు. క్రయ విక్రయాలపై దళారులు జోక్యం గురించి ఫిర్యాదులు వస్తున్నాయని, అవినీతి నిరోధక శాఖ అధి కారులు ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయ రికార్డులను పరిశీ లించేలా డిమాండ్ చేస్తామన్నారు. ఫిర్యాదుల గురించి స్టాం పులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రికి లేఖ రాస్తామని చెప్పారు. చిలక లూరిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.అనిల్, చిలకలూరి పేట పట్టణ అధ్యక్షురాలు షేక్ షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ నేత బాలు నాయక్ మృతి

ప్రజాశక్తి - రెంటచింతల



మండలంలోని మల్లవరం మాజీ సర్పంచ్ కొర్ర బాలు నాయక్(56) బుధవారం వేకువజామున హైదరా బాద్‌లోని యశోద ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయనకు భార్య మంగమ్మ, ఒక కూతురు ఉన్నారు. బాలు నాయక్ మృతి పై టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పది రోజుల క్రితం ఎన్నారై హాస్పిటల్ లో చికిత్స పొందిన ఆయన మెరు గైన చికిత్స కోసం హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చేరారు.నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, జి.సుమంత్‌రెడ్డి, రైతు విభాగం కార్యదర్శి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన 20 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.13 లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అందజేశారు.



చెక్కులు అందజేస్తున్న మంత్రి విడదల రజిని

స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లోని వైసిపి కార్యాలయంలో బుధవారం చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. యడ్లపాడుకి చెందిన కర్నాటి నాగలక్ష్మికి 1 లక్ష 60 వేల రూపాయలు, కావూరుకి చెందిన సందేపోగు ప్రశాంత్ కుమార్‌కి 1లక్ష 20 వేల రూపాయలు,సొలస కి చెందిన కుంభా నాగేశ్వరరావుకి 1 లక్ష 20 వేల రూపాయలు, వేలూరుకి చెందిన చౌటు పల్లి దాసుకి 55 వేల రూపాయలు, చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రతిగటం వెంకటేశ్వర రాజుకి 72 వేల రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాటా ్డుతూ ఆపదలో ఉన్న వారికి నేనున్నా నని ప్రతి ఒక్కరికి ఏదో విధంగా ఆడుకుంటున్న ముఖ్యమంత్రి, పేదల కోసం నిరంతరం కష్ట పడుతున్నారని ప్రశంసించారు.

ఫ్రెండ్లీ పోలీస్ కోసమే 'పల్లె నిద్ర'

ప్రజాశక్తి-పెదకూరపాడు



ఫ్రెండ్లీ పోలీస్ కోసమ పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు పెదకూరపాడు ఎస్సై వెంకట్రావు తెలిపారు. బుధవారం పెదకూరపాడు మండలంలోని గారపాడు గ్రామంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగుబోతులను నియంత్రించాల్సిందిగా విన్నపాలు వచ్చినట్లు చెప్పారు. జిల్లా అధికారులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.

సంకల్ప యాత్రను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



జనసేన పార్టీ నాయ నాయకులు బొర్రా వెం కట అప్పారావు చేపట్టిన జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వ సంకల్ప యాత్రను పోలీసులు అడ్డు కున్నారు. సత్తెనపల్లి మండలం గర్నెపూడిలో సంకల్ప యాత్రను బుధవారం ప్రారంభించారు. సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ జెండా ఊపి యాత్రను ప్రారం భించారు. సంకల్ప యాత్రకు ఎలాంటి అనుమతి లేదంటూ రూరల్ పోలీసులు బొర్రా వెంకట అప్పారావును అడ్డుకున్నారు. జనసేన , టిడిపి నేతలు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. అప్పారావును అదుపులోకి తీసు కున్నారు. దీంతో జనసేన టిడిపి నాయకులు పెదమక్కెన- గర్నెపూడి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. పోలీస్ వాహనాన్ని అడ్డుకున్నారు. తక్షణం ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి అంబటి రాంబాబు, సిఎం జగ న్మోహన్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న జనసేన టిడిపి నేతలను చెదర కొట్టారు. సంకల్ప యాత్ర ప్రచార రథాన్ని సీజ్ చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. ముందుగా ఎన్టీఆర్, కోడెల శివప్రసాద్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యాత్రలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సాంబశివ రావు, కౌన్సిలర్ ఆర్.సుమన్, జనసేన రాజు పాలెం మండల పార్టీ అధ్యక్షులు టి.నర్సయ్య టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎ. అమరేశ్వరరావు, టిడిపి నేతలు వై. వెంకటేశ్వర రావు, జి.అప్పారావు, ఎం.రామచంద్రరావు , ఎం.సాంబశివరావు పాల్గొన్నారు.



అత్యుత్తమ వైద్యం అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని విజయపురి సౌత్‌లో బుధవారం మండల పరిషత్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల మండల పరిషత్ అధ్యక్షులు బూడిద మంగమ్మ తనయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం గర్భిణులకు హెల్త్ కిట్లు అందజేశారు. ఎంపీడీవో సరోజినీ దేవి మాట్లాడుతూ విజయపురిసౌత్ లోనే రెండో రోజు వైద్యశిబిరం స్థానిక హైస్కూల్ ప్రాంగణంలో గురువారం నాడు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లుస్వామి, జగనన్న ఆరోగ్య సురక్ష కన్వీనర్ శెరెడ్డి వీరారెడ్డి, ఈ.ఓ.పి.ఆర్డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్లతో మాట్లాడుతున్న జేసీ ఎ.శ్యాంప్రసాద్

రీసర్వే వేగవంతానికి ఆదేశాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

భూములు రీసర్వే వేగవంతం చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సత్తెనపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం రాత్రి జేసీ సందర్శించారు. గ్రామ సర్వేయర్ల తో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. భూముల రీసర్వే కు సంబంధించి ఆన్‌లైన్ లో ఏవిధంగా నమోదు చేస్తున్నారనే విషయాలను తనిఖీ చేశారు. సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. ఆర్డీఓ బిఎస్ఎన్ఎల్ రాజకుమారి, తహశీల్దార్ సురేష్, మండల సర్వేయర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

28న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-రొంపిచర్ల

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగు తుందని ఎండిఒ కె. మ్యాథ్యూబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మండలంలో జరుగు తున్న అభివృద్ధి పనులపై, ఇతర అంశాలపై సమీక్ష జరుగు తుందని అన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాల్సిందిగా కోరారు.



'నైపుణ్యాభివృద్ధి కేసులో బహిరంగ చర్చకు సిద్ధమా?'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నైపుణ్యాభివృద్ధి కేసులో సకల శాఖల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తో సహా వైసిపి నాయకులు ఎవరితోనైనా బహిరంగ చర్చకు సిద్ధమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు సవాల్ విసిరారు. స్థానిక టిడిపి కార్యా లయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబటి వ్యవహారశైలి, అవినీతిపై సొంత పార్టీ నాయకులే హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ వేసిన సంగతి మరచి పోయారా? అని ప్రశ్నించారు. 1989 లో ఎమ్మెల్యేగా అయిన తర్వాత మళ్లీ ఎమ్మెల్యేగా గెలవడానికి అంబటికి ముప్పై ఏళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ కేసుల్లో జగన్ వాయిదాలకు హాజరైతే శాశ్వతంగా జైల్లోనే ఉంటారని విమర్శించారు. చంద్రబాబు 17ఎ పై పోరాటం చేస్తున్నారని, జగన్‌రెడ్డి జేబు సంస్థ సీఐడీ ద్వారా దొంగ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. నైపుణ్యాభివృద్ధి కేసులో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామంటూ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారని, వెంటనే తమ పార్టీ నాయకులు వర్ల రామయ్య, పట్టాభి సవాల్ విసిరితే ఇంతవరకూ స్పందించ లేదని ఎద్దేవా చేశారు. భువనేశ్వరి గురించి కొడాలి నాని మాట్లాడితే తన పతనం తానే కొనితెచ్చుకున్నట్లేనని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్ మాట్లాడుతూ అరగంట మంత్రి అంబటికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ భువనేశ్వరి లను విమర్శించే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎ.సోంబాబు, అబ్దుల్ ఖుమీర్, గంగా శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

29న సింహ గర్జన మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -కారంపూడి



ఈ నెల 29వ తేదీన గుంటూరు నగరంలోని ఆంధ్ర ముస్లిం కాలేజీ గ్రౌండ్ లో జరగనున్న నూరు బాషా ముస్లిం సింహ గర్జన మహాసభ జరుగుతుందని కారంపూడి మండల నూర్ భాషా ముస్లిం అసోసియేషన్ అధ్యక్షులు షేక్. సైదా తెలిపారు. మండలంలోని నూర్ బాషా ముస్లిం లందరూ హాజరై ఈ సభను జయప్రదం చేయాల్సిందిగా కారంపూడి నూరుబాషా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సైదా, కార్యదర్శి నజీర్ అహ్మద్ పిలుపు నిచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు దూదేకుల వారికి చట్టసభలలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, మైనార్టీ పదవులలో వర్గీకరణ దామాషా ప్రకారం దూదేకులకు పదవులు, బడ్జెట్ తప్పనిసరిగా కేటాయించాలని, ఏ రాజకీయ పార్టీ అయితే తమకు చట్టసభలలో అవకాశం కలిపిస్తుందో వారికి సంపూర్ణ మద్దతు ఇస్తామని అన్నారు.



చేబ్రోలులో ప్రభుత్వ భూముల పరిశీలన

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని వడ్లమూడి, నారాకోడూరు గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ భూముల బౌండరీలను బుధవారం జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ మాట్లాడుతూ నారాకోడూరులోని ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ కాలనీ సమీపంలో ఉన్న కుంట పోరంబోకు భూమిని, నారాకోడూరు-గుంటూరు వెళ్ళే ప్రధాన రహదారి పక్కన నారాకోడూరులోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే నిమిత్తం కేటాయించిన 173 స్థలాలకు చెందిన భూములను, వడ్లమూడి గ్రామ పరిధిలోని క్వారీ భూములలోని 40.43 ఎకరాల సంబంధించి భూములను పరిశీలించారు. వడ్లమూడి క్వారీ భూములు 40.43 ఎకరాలను అలైనేషన్ కోసం విజ్ఞాన కళాశాల యాజమాన్యం కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల పరి శీలనలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె అజీజ్, మండల సర్వేయర్ ఆంజనేయులు, వీఆర్వోలు సాంబశివరావు ఎం.సుధాకర్ పాల్గొన్నారు. క్వారీ భూముల పరిశీలనకు ఉన్నతాధికారులు వచ్చారన్న సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా జెసి మాట్లా డుతూ గతంలో జరిగిన పంచాయతి తీర్మానం మేరకు క్వారీ భూముల్లో బిసి బాలిక హాస్టల్, వాటర్ ట్యాంక్ నిర్మిస్తామని, వేరే ఎవరికి ఈ స్థలం కేటా యించే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో చేబ్రోలు మండల టిడిపి అధ్యక్షులు మైలా వెంకటరామ రాజు, మండల రైతు సంఘ ప్రధాన కార్యదర్శి సింహాద్రి సాం బయ్య, బిసి సెల్ అధ్యక్షులు ఉయ్యూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పురవేదికపై ఎమ్మెల్యే శివకుమార్ తో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మర్రి రాజశేఖర్

బస్సు యాత్రకు ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వైఎస్సార్సిపి పార్టీ జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ బుధవారం తెనాలిలో పర్య టించారు. అక్టోబర్ 26న తెనాలినుంచి ప్రారంభం కానున్న సామాజిక సాధికార బస్సుయాత్రకు తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి బస్సు యాత్రను రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో ఒకసారి ప్రారంభం చేస్తున్నా మన్నారు. ఉత్త రాంధ్రలో ఇచ్ఛాపురం కోస్తాంధ్రలో తెనాలి నుండి రాయల సీమలో సింగనమల నుంచి బస్సు యాత్ర ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన మేలుపై ఈ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు మూడు ప్రాంతాల్లోనూ మూడుసభలు నిర్వహిస్తామని, గురువారం నుంచి ప్రారంభం కానున్న బస్సుయాత్రను విజయ వంతం చేయాలన్నారు.

' మోసం చేయడానికే బస్సు యాత్ర'

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

ఎస్సీ,ఎస్ టి,బీసీ, మైనారిటీలను మోసం చేసేం దుకే రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయ బస్సు యాత్ర మొదలు పెట్టిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు వలివేటి మురళీకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ సుశీలరావు అన్నారు. బుధ వారం పెదకాకాని టిడిపి కార్యాలయంలో మండల ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేష్ అధ్యక్షత వహించారు. వారు మాట్లా డుతూ జూపూడి ప్రభాకర్ ఊసరవెల్లి అని, ఈ బస్సు యాత్రను యావత్ దళిత జాతి వ్యతిరేకించాలని అన్నారు.ఆత్మకూరు వెంకటేశ్వర్లు, శాంతిరాజు, కోటేశ్వరరావు, విజయ్ బాబు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

గ్రామస్థాయికి పరిపాలన వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇంటి ముంగిటికే వేగవంతంగా, పారదర్శకంగా అందించటంతో పాటు మౌలిక సౌకర్యాలతో అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనమర్లపూడిలో రూ. 82.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం, డాక్టర్ వైయస్సార్ఆరోగ్య సంరక్షణ, డాక్టర్ వైయస్సార్ రైతు భరోసా కేంద్ర భవ నాలను బుధ వారం పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కేంద్రాల్లోని వివిధ విభాగాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శ్రవణ బాబు, పెదకాకాని జడ్పిటిసి



సభ్యురాలు గోళ్ల జ్యోతి, తహశీల్దార్ పి.రత్నం, ఎంపీడీవో రామకృష్ణ, అనమర్లపూడి సర్పంచ్ డి.సుభాషిని, తంగెళ్ళమూడి సర్పంచ్ జి. కిషోర్ బాబు , అనుమర్లపూడి పంచాయతీ కార్యదర్శి జి. రామకృష్ణ పాల్గొన్నారు.

3న మండల పరిధిలో ఎస్ఈఎఎస్

ప్రజాశక్తి-తెనాలిరూరల్



బుర్రిపాలెం రోడ్డు మాంటిస్సోరి పాఠశాలలో బుధ వారం పలువురు ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం జరిగింది. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(సీస్) లో భాగంగా మండల విద్యాధికారులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నవంబర్ 3వ తేదీన రాష్ట్రం లోని 27 వేల పాఠశాలల్లో సీస్ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. తెనాలి మండలంలో 3,6,9 తరగతుల విద్యార్థులను పరీక్షించేందుకు 46 పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. దీని ప్రకారం మండల స్థాయి రిపోర్టులు తయారు చేస్తారని అన్నారు. ఎం పికైన పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు ఇచ్చిన అసెస్మెంట్ ఫ్రేమ్ వర్క్ ప్రకారం విద్యా ర్థులను సన్నద్ధపరచాలని ఉపాధ్యాయులకు ఆదే శాలు జారీచేశారు. ఎంఇఒ-2 వి.జయంతిబాబు మాట్లా డుతూ గతంలో మాదిరిగా ఇవిఎస్, సైన్స్, సాంఘిక శాస్త్రాల్లో ప్రశ్నలు ఉండవన్నారు. కేవలం ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసి, ఆయా తరగతి స్థాయి గణితంలో మాత్రమే పరీక్ష నిర్వహిస్తామని, ప్రైవేట్, ప్రభుత్వ ఎయిడెడ్, కేంద్ర ప్రభుత్వ పాం ఁశాలల్లో ఈ సర్వే నిర్వహించనున్నట్లు వివరించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఒఎంఆర్ షీట్ లోని పాఠశాల వివరాలు తెలియచేసే కోడ్స్ మొదలైన వాటి గురించి వివరించారు.

3వ తరగతి విద్యా ర్థులకు పరీక్షా సమయం 60 నిమిషాల ఉంటుందని, ఎఫ్ఎల్ఎన్ లాంగ్వేజ్, ఎఫ్ఎల్ఎన్ న్యూమరసీ, గణితం, సెకండ్ లాంగ్వేజ్ విభాగంలో 10 ప్రశ్నలు ఉంటాయని చెప్పారు. 6వ తరగతివిద్యార్థులకు పరీక్ష సమయం 75 నిమిషాలు ఉంటుందని, ఎఫ్ఎల్ఎన్ లాంగ్వేజ్-10, ఎఫ్ఎల్ఎన్ న్యూమరసీ-10, గణితం-15, సెకండ్ లాంగ్వేజ్ విభాగంలో 15 ప్రశ్నలు ఉంటాయని అన్నారు. 9వ తరగతి విద్యార్థు లకు పరీక్ష సమయం 90 నిమిషాలు అని, ఎఫ్ఎల్ఎన్ లాంగ్వేజ్-10 ఎఫ్ఎల్ఎన్ న్యూమ రసీ-10, గణితం-20, సెకండ్ లాంగ్వేజ్ విభాగంలో 20 ప్రశ్నలు ఉంటాయని వివరించారు. పరీక్షల్లో పేర్కొన్న ప్రశ్నలని ఇన్విజిలేటర్ ముందుగా చదివి వినిపిస్తారని అన్నారు. సమా వేశంలో తెనాలి మండలంలో ఎంపికైన 46 పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, మండలం ఎడ్యుకేషనల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశం..రసాభాస

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం రసాభాసగా జరిగింది. ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులకు విలువ కూడా ఇవ్వడం లేదని, మండల ప్రజా ప్రతినిధులు మండల అభివద్ధి అధికారి ప్రభాకరరావు దష్టికి తీసుకొని వచ్చారు. కొన్ని రోజులు క్రితం పేరేచర్లలో మండల నీటిపారుదల శాఖ అధికారులు ఒక కోటి 86 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. అలా నిర్వహించిన కార్యక్రమానికి మండల ఎంపీపీ అయిన తనకు ఎటువంటి ఆహ్వాన పత్రం అందలేదని ఎంపీపీ మన్నవ స్వప్న సంబంధిత అధికారులను అడిగారు. అందుకు అధి కారులు పొంతన లేని సమాధానం ఇవ్వడంపై ఎంపిపి వారిని ప్రశ్నిం చారు. వెంటనే మండల అభివృద్ధి అధికారి ప్రభాకరరావు మరో మారు ఇలా జరగకుండా చూసుకోవాలని అధికారులను హెచ్చరించడంతో ఎంపిపి శాంతించారు. మేడికొండూరు సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ మండలంలో కొంతమంది అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండకుండా కనీసం ఫోన్ చేసినా కూడా స్పందించడం లేదని అన్నారు. పేరేచర్ల గ్రామ ఎంపీటీసీ వల్లెపు శ్రీను మాట్లాడుతూ తన గ్రామంలో స్మశానవాటిక స్థలం కోసం అధికారుల చుట్టూ ఎన్ని ప్రదక్షిణలు చేస్తు న్న సంబంధిత అధికారులు మిన్నకుండి పోతున్నారని, అధికార పార్టీలో ఉండి కూడా ప్రజలకు ఏమి చేయ లేకపోతున్నానని కన్నీటి పర్యంతమయ్యాడు. సమస్య పరిష్కరించకుంటే మృతదేహాలతో రోడ్డుపై ధర్నా చేస్తానని వల్లెపు శ్రీను అన్నారు. వెంటనే మండల అధి కారులు హామీ ఇవ్వ డంతో సమావేశం సజావుగా జరిగింది. తకార్య క్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస శర్మ, మండల అభివృద్ధి అధికారి ప్రభాకరరావు, జడ్పిటిసి సభ్యులు కందుల సిద్దయ్య,ఈవోపీఆర్డి రవికుమార్ పాల్గొన్నారు.

ఆలపాటి 'పెళ్లి కానుక'

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి నియోజకవర్గంలో తెలుగింటి ఆడపడు చులకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెళ్లి కానుక బహూకరిస్తున్న విషయం తెల్సిందే. పార్టీలకు అతీతంగా పేదింటి ఆడపడుచులకు మంగళసూత్రం, ఉంగరం అందించడం అభినందనీయమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నారు. స్థానిక 23వ వార్డుకు చెందిన నలుకుర్తి యేసు, లలిత దంపతుల కుమార్తె ఒలీవ వివాహ సందర్భంగా పెళ్లి కానుక గా ఉంగరం, చీర, సారే బహుకరించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు షేక్ కరిముల్లా, నాగూర్, అచ్చయ్య, కొండా రమాదేవి, ముజీబ్, అస్లాం, జానీ, హంస తదితరులు పాల్గొన్నారు.



వ్యాసరచన, డిబేట్ పోటీలు

ప్రజాశక్తి-మంగళగిరి

పోలీస్ అమరవీరుల వారోత్సవాలు భాగంగా బుధ వారం మంగళగిరి ఏపీ ఎస్పీ ఆరో బెటాలియన్ అధికారులు పట్నంలోని ఎస్ ఎల్ ఎం చైతన్య హై స్కూల్, మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీఎస్పీ బెటా లియన్ కమాండెంట్ కె ఎస్ ఎస్ వి సుబ్బారెడ్డి, అని స్టెంట్ కమాండెంట్ ఈఎస్ఇ సాయి ప్రసాద్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ స్మిత పద్మజ

41వ డివిజన్ ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు గుంటూరు నగరంలోని 41వ డివిజన్ 179 సచివాలయం అర్బన్ హెల్త్ కేర్ సెంటర్‌లో బుధవారం నిర్వహించారు. సదరు కార్యక్రమంలో పాల్గొని, ప్రజలకోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, క్యాంపు నందు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్యులను అడిగి 41వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డుపల్లి స్మిత పద్మజ తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్లు,పారా మెడికల్ సిబ్బంది,ఆశ వర్కర్లు, అంగన్ వాడి కార్యకర్తలు,సచివాలయాల కార్యదర్శులు, వాలంటీర్లు,నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

విజయవాడలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి నవరాత్రుల దీక్షలు పూర్తిచేసుకుని రాష్ట్ర నలుమూలల నుంచి దుర్గ గుడికి వచ్చిన భవాని యాత్రికులకు బుధవారం మంగళగిరి మన్నెం వారి వీధికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, అనిత దంపతులు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న యాత్రికులకు మన్నెం దంపతులు చేస్తున్న ధార్మిక కార్యక్రమాన్ని పలువురు యాత్రికులు అభినందించారు.

రూ.10 కోట్లతో ఇండో-ఇజ్రాయిల్ పాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్

25.57 ఎకరాల్లో నకరికల్లు మండలం గుండ్లపల్లిలో ఏర్పాటు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



సాగులో సరికొత్త విధానాలను, సాంకేతికతలు రైతులకు అందించేందుకు భారతదేశం, ఇజ్రాయిల్ దేశం చేసుకున్న ఒప్పంద ప్రాజెక్టు ఇండో ఇజ్రాయిల్ ప్రాజెక్టు పల్నాడు జిల్లాలోని నకరికల్లు మండలం, గుండ్లపల్లిలో ఏర్పాటుకు సంబంధించిన పూర్తి స్థాయి ఆమోదానికి సంబంధించిన ఉత్తర్వులను కేంద్రం బుధవారం జారీ చేసిందని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. దీంతో ప్రాజెక్టులో ముందడుగు పడినట్లు అయ్యిందని తెలిపారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో అత్యాధునిక సదుపాయాలతో 25.57ఎకరాల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. పల్నాడులో ఏర్పాటు కాబోయే ప్రాజెక్టు ద్వారా మిరప, కూరగాయల సాగుకు సంబంధించిన విధానాలు రైతులకు అందుతాయన్నారు. తక్కువ నీటి లభ్యతతో, రసాయనాలు తక్కువ ఉపయోగించి అధిక దిగుబడులు ఎలా పొందవచ్చు, నూతన వంగడాలను తయారు చేసే సాంకేతికతలు, వ్యవసాయంలో సూచనలు ఈ ప్రాజెక్టులోని ల్యాబ్‌లు, పరికరాలు ద్వారా అందుతాయని తెలిపారు. పల్నాడులో ఏర్పాటయ్యే ప్రాజెక్టులో ప్రధానంగా మిరప, టమోట, చెర్రి టమోటా, దోసకాయ, వంకాయ, క్యాప్సికమ్, ఇతర కూరగాయలు సాగు చేసే విధానాలు రైతులకు అందేలా ఉత్తర్వులు ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. నర్సరీలు పెంపకం కోసం ఫ్యాన్‌లు, ప్యాడ్ వ్యవస్థతో కూడిన గ్రీన్‌హౌస్, హై టన్నెల్‌లు, వెంటిలేటెడ్ గ్రీన్‌హౌస్‌లు, ఫ్రీ కూలింగ్ ఛాంబర్‌లు, సహజ వెంటిలేటెడ్ గ్రీన్‌హౌస్‌లు నిర్మాణం చేస్తారని తెలిపారు. వ్యవసాయాధారితమైన పల్నాడులో ఈ ప్రాజెక్టు ద్వారా మంచి రోజులు వస్తాయని, అధిక దిగుబడుల దిశగా రైతులు సాగు చేసేందుకు అవకాశం ఉంటుందని ఎంపి తెలిపారు.

వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు డేవిడ్ ఎంపిక

నారాకోడూరు జడ్‌పిహెచ్ పాఠశాలలో అభినందించిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - చేబ్రోలుల



వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎపి రాష్ట్రం తరపున మండలంలోని నారాకోడూరు జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థి కె.డేవిడ్ ఎంపికయ్యాడని బుధవారం ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు తెలిపారు. అక్టోబర్ 7 నుండి 9వ తేదీ వరకు కడప జిల్లాలో జరిగిన అండర్ 17 బాలుర వాలీబాల్ విభాగంలో తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరుపున జాతీయస్థాయిలో ఆడేందుకు డేవిడ్ ఎంపికయ్యాడని చెప్పారు. నవంబర్ 1వ తేదీ నుండి 5వరకు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం శ్రీనగర్‌లో నిర్వహించబోయే అండర్ 17వాలీబాల్ పోటీల్లో పాల్గొనేందుకు ఈనెల 26న శ్రీనగర్‌కు వెళ్లనున్నాడని తెలిపారు. జడ్‌పి హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న డేవిడ్‌ను ఈ సందర్భంగా చేబ్రోలు మండల విద్యాశాఖ అధికారులు ఎవిహెచ్ ప్రసాద్, ఆర్ సుబ్బారావు, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరి, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ డి అంకమ్మరావు, గ్రామ పెద్దలు డేవిడ్‌కు అభినందనలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న తులసీరామ్

కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టీసి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు) రాష్ట్ర నాయకులు వి.తులసీరామ్ కోరారు. బుధవారం స్థానిక బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో 22 విభాగాలలో 20వేల మంది కార్మికులు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి కనీస వేతనాలుగానీ, చట్టపరమైన సౌకర్యాలేవీ వర్తింప చేయట్లేదన్నారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసినా, సంస్థలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు థర్డ్‌పార్టీ విధానంలోనే పనిచేస్తూ అటు యాజమాన్యం, కాంట్రాక్టర్ల దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. అవుట్‌సోర్సింగ్ కార్మికుల నుండి కాంట్రాక్టర్లు యాజమాన్యం నుండి కమిషన్‌తో పాటు, అనధికారికంగా కార్మికుల వద్ద నుండి దాదాపు రూ.5వేలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఉద్యోగాల నుండి నిర్ధాక్షిణ్యంగా తొలగిస్తున్నారన్నారు. కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు, ఎటిఎం కార్డులు, పిఎఫ్, ఇఎస్ఐ కార్డులు, వర్కర్ల దగ్గర కాకుండా, కాంట్రాక్టర్ల దగ్గర ఉంటున్నాయన్నారు. ఆర్టీసిలో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని కోరారు. అలాగే కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరికీ బస్ పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని, లేనిఎడల ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సెక్రెటరీ జనరల్ బి.ముత్యాలరావు, సిఐటియు నాయకులు ఆది నికల్సన్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీల కోసం 8న విద్యాసంస్థల బంద్

ప్రజాశక్తి-గుంటూరు



అభివాదం చేస్తున్న నాయకులు

కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు నవంబర్ 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను చేపడుతున్నట్లు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కొత్తపేట మల్లయ్యలింగం భవన్‌లో వివిధ సంఘాల నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చైతన్య, ఎన్‌ఎస్‌యుఐ కరీం, టిఎన్‌ఎస్‌ఎఫ్ అమరనాథ్ మాట్లాడుతూ 32 మంది ప్రాణత్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించి 8వ తేదీతో వెయ్యి రోజులు అవుతుందన్నారు. లాభాల్లో ఉన్న ఉక్కు పరిశ్రమను కేంద్రంలోని మోడి ప్రభుత్వం ప్రైవేటీకరించాలని నిర్ణయించటం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం రంగ సంస్థ విశాఖ ఉక్కుకు గనులు కేటాయించకుండా, కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు కేటాయిస్తుందని విమర్శించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్ర విభజన సందర్భంగా కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని వాగ్ధానం చేసి, ఇప్పుడు తుంగలో తొక్కారన్నారు. ఇతర విభజన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయకుండా కేంద్రం మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్షాలు కేంద్రంపై పోరాకుండా, వారికి సాగిలపడుతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో చేపట్టిన ఉద్యమంలో యువత భాగస్వాములు కావాలన్నారు. బంద్‌కు ముందు జిల్లాలో అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 8న కెజి టు పీజీ వరకూ అన్ని విద్యా సంస్థలూ బంద్‌కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి ఎస్.కె. సమీర్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వలి పాల్గొన్నారు.

27న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ, డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ టి.సేవాకుమార్, బిఎస్‌పి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సిహెచ్.వాసు, బిజెపి జిల్లా కార్యదర్శి ఆర్.భాస్కరరావు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సునీల్, టిడిపి నాయకులు కె.శివరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల సవరణకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితా ఈనెల 27న ప్రచురించటం జరుగుతుందన్నారు. సదరు ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను 27నుండి డిసెంబర్ 12వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. నవంబర్ 4, 5తేదీలు, డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక క్యాంపుల ద్వారా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించబడతాయని వివరించారు. కావున రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా సరిచూసుకొని వాటిపై అభ్యంతరములు ఉంటే సంబంధిత ఈఆర్‌ఓలకు తెలియజేయాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా, గుంటూరు ఆర్‌డిఓ పి.శ్రీకర్, జిఎంసి అదనపు కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాల్లో ఖాళీల భర్తీకి స్కిల్ టెస్ట్



అభ్యర్థులకు స్కిల్ టెస్ట్ నిర్వహిస్తున్న జెసి, ఇతర అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాలలో ఖాళీగా ఉన్న 15 ఎంఆర్ కేటగిరీకి చెందిన ఐఈఆర్‌పి పోస్టులకు జిల్లా సంయుక్త కలెక్టర్, నియామక కమిటీ ఛైర్మన్ జి.రాజకుమారి అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ స్కిల్ టెస్ట్ నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన ఈ స్కిల్ టెస్ట్‌కు 37 మంది అభ్యర్థులకుగాను 35 మంది హాజరయ్యారు. ఈ ఎంపిక కమిటీలో గుంటూరు, పల్నాడు, బాపట్ల డిఇఒలు పి.శైలజ, కె.శామ్యూల్, పి.వి.జె.రామారావు, గుంటూరు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, ఎంపిక కమిటీ కన్వీనర్ జి.విజయలక్ష్మి, సహిత విద్య విషయనిపుణులు డాక్టర్ వి.సాయికృష్ణ, జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. 26న హెచ్‌ఐ, విఐ కేటిగిరీ అభ్యర్థులకు స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉమాశంకర్‌రెడ్డి తదితరులు

కళ్లం కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు :కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కాలేజిలో ఎంబిఎ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలో ఖఅసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు రూ.5 లక్షల వార్షిక వేతనం పొందుతారని ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ పి.ఎల్.మాధవరావు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఇర్షాద్, అధ్యాపకలు శ్యామలాదేవి, ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు.

విజేతలకు మెమెంటో, సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి :



మెమెంటో అందజేస్తున్న మురళీకృష్ణ

ఇటీవల విజయ వాడలో నిర్వహిం చిన దసరా ఉత్సవాల్లో పాల్గొని కూచిపూడి నృత్యం ప్రదర్శించిన తాడే పల్లి విఆర్ అపార్టు మెంట్‌లోని రెండు బృందాలకు బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పి.మురళీ కృష్ణ బుధవారం మెమెంటో, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ హేమంత్‌కుమార్, వజ్ర రెసిడెన్సీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.చంద్రశేఖర్, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.